# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 90 మంగళవారం 30-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


# నూతన సంవత్సర వేడుకలలో తస్మాత్ జాగ్రత్త



నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి...వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు..జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.. డి. జానకి ఐపీఎస్,క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా – జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్‌నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండి పిల్లలుఉపెద్దలు అందరూ తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాలు జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ సూచించారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించడం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున పటిష్టమైన బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదకరంగా, ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వేడుకలు జరపవద్దని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ పట్టణానికి సంబంధించిన బైపాస్ రహదారి వెంబడి డిసెంబర్ 31 రాత్రి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది. ఈ మార్గంలో రాష్ డ్రైవింగ్, రాష్ రైడింగ్, బైక్ రేసింగ్, స్టంట్స్ వంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడరాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ కార్యక్రమాలు నిర్వహించడానికి పోలీసు అనుమతి లేదు.వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే జరుపుకోవాలి.పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు.టపాసులు పేల్చడం, డీజేలు ఉపయోగించడం నిషేధం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, అతివేగం వద్దు.రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు నిర్వహించరాదు.ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడవద్దు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటాం.న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై కఠిన చర్యలు ఉంటాయి.మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలి, మైనర్లకు మద్యం విక్రయించరాదు.బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తాం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలి.న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దు.అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చిన న్యూ ఇయర్ మెసేజ్లను ఓపెన్ చేయరాదు మరియు ఫార్వర్డ్ చేయరాదు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ ప్రజలను కోరారు.

## అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

- గ్రేటర్ పరిధిలోని మండలాల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి
- ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) బృందం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: – గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టీ యూ డబ్ల్యూ జే (ఐజేయూ) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వే ం క ట ల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

2లో

## కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం ఎక్కడ...?

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొదటి లిస్టులో పేరు... మరి ప్రొసీడింగ్ లెటర్ ఎక్కడ...
- కాంగ్రెస్ పాలనలో పేదలకు జరగని న్యాయం... ఇందిరమ్మ ఇంటి దరఖాస్తు లో అవకతవకాలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి: – నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ వార్డు నెంబర్ 21 ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ పథకానికి అప్లై చేసుకోవడం జరిగింది లెటర్లో సీరియల్ నెంబర్ 21 క్రమ సంఖ్య 40 ఏదుల సౌజన్య /శేఖర్ మొదటి లిస్టులో పేరు ఖరారు అయింది వచ్చింది. మరి ఇప్పటికి రెండు మూడు విడతలు కావస్తున్న ప్రొసిడింగ్ లెటర్ అందలేదు. పూటకు ఒక పార్టీ మారేటోనికి నాయకుల కు జేజేలు కొట్టే వారికే నా అన్ని సంక్షేమ పథకాలు. ఇస్తారా. నిజమైన అర్హులను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందా.

2లో

## ఓటరు జాబితా తయారీకి కసరత్తు..

తెలంగాణలోని 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025 డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 10 వరకు ఈ జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావాల్సిన సుమారు రూ.700 కోట్ల నిధుల కోసం వచ్చే మార్చిలోగా ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పురపాలక సంఘాలకు కొత్త పాలకవర్గాలను ఎన్నుకునేందుకు ఈ కసరత్తు కీలకం కానుంది. నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లోనూ ఓటర్ల నమోదు ముమ్మరంగా సాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగియడంతో..

2లో

## హైదరాబాద్ ఉప్పల్‌లో దారుణం..

మనిషి జీవితం అంటేనే కష్టాలు, సుఖాలతో ముడిపడి ఉంటుంది. కష్టాలను ఎదుర్కొని ముందుకు సాగినప్పుడే అంతా మంచి జరుగుతుంది. అయితే ఇటీవల కాలంలో చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ సమస్యకు పరిష్కారం చిన్నదే అయినా క్షణికావేశంలో వారు తీసుకుంటున్నా నిర్ణయాల కారణంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ ఆత్మహత్యలు కేవలం చదువు రాని వారు మాత్రమే చేసుకోవడం లేదు.. చదువుకొని.. మంచి జాబ్ చేసే వారు కూడా పాల్పడుతున్నారు. కుటంబ కలహాలు, ఆర్థిక కారణాలు ఏమైనా ఆత్మహత్యలు చేసుకోవడం ఇటీవల ఎక్కువ అయిపోయాయి. తాజాగా ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది.

2లో

## మరో చెరువుకు పునరుజ్జీవం..

హైడ్రా (న్ణ=ూూా) చేపట్టిన 'ఆపరేషన్ అంబీర్ చెరువు' ద్వారా ప్రగతినగర్ చెరువుకు పునరుజ్జీవం లభిస్తోంది. వ్యర్థాలతో నిండిన ఈ చెరువును ప్రక్షాళన చేసేందుకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో సిబ్బంది సెలవుల్లోనూ శ్రమించి 104 లారీల చెత్తను తొలగించారు. చికెన్, మాంసం వ్యర్థాలను పారబోస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు.. చెరువు మధ్యలో ఉన్న రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపుతూ.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మురుగునీరు చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థానికులు మద్దతు తెలుపుతున్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రగతినగర్ ప్రాంతంలో ఉన్న అంబీర్ చెరువుకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు హైడ్రా నడుం బిగించింది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన ఈ చెరువు..

2లో

## ఉచిత శిక్షణ, ఆపై 100 శాతం ఉద్యోగం..

స్టీరింగ్ పట్టండి.. స్వశక్తితో ఎదగండి.. హైదరాబాద్‌లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తెలంగాణ మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీసుల సహకారంతో డ్రైవర్ ఉద్యోగ మేళాను నిర్వహిస్తోంది. మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా బైక్ టాక్సీ, ఈ-ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణ & లైసెన్స్ జారీలో సహాయం, డ్రైవింగ్ అనుభవం లేకున్నా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు.. వాహన లోన్/ లీజు సౌకర్యం అండ్ ఉపాధి అవకాశం ఉంటుందని సీపీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. 21ఉ45 ఏళ్ల మహిళలు (హైదరాబాద్ వాసులై ఉండాలి).. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (గ్రుజ), అంబర్‌పేట్, హైదరాబాద్ లో జనవరి 3 వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడేందుకు, స్వయం ఉపాధి సాధించేందుకు హైదరాబాద్‌లో ఓ కీలక కార్యక్రమం జరగనుంది.

2లో

## తొమ్మిదవరోజు..సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం..




- 144 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు"పూర్తి..
- నేటితో ముగిసిన కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడ్గుల: – మాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరంలో నేటితో ముగిసిన కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ...

2లో

## కొండూరు రాములమ్మ పెద్దకర్మ...



- కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ తల్లి స్వర్గీయ కొండూరు రాములమ్మ పెద్దకర్మ...
- పూలమాలలు వేసి నివాళులు అర్పించాన...
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్ రెడ్డి,

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: – సోమవారం నాడు మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ తల్లి స్వర్గీయ కొండూరు రాములమ్మ పెద్దకర్మ... సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం హాజరై, స్వర్గీయ రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమం

- వేపురు గ్రామం,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ తల్లి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న..
- ఉప్పల వెంకటేష్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: – సోమవారం కల్వకుర్తి మండలంలోని వేపురు గ్రామంలో సీనియర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండూరు గోవర్ధన్ తల్లి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# తొమ్మిదవరోజు..సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం..






- 144 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు"పూర్తి..
- నేటితో ముగిసిన కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడ్గుల: - మాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరంలో నేటితో ముగిసిన కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ...విజయవంతంగా మాడుగుల మండల ప్రజలకు తొమ్మిది రోజులుగా ఉచిత కంటి సేవలు అందించిన సందర్భంగా.ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..గత తొమ్మిది రోజులుగా నిర్విరామంగా సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలోఐదు రోజులుగా నడుస్తున్న కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ ఈరోజుతో ముగిసిందని తెలుపుతూ..ఈ శిబిరానికి మొత్తంగా.5,200 మంది వరకు హాజరవ్వగా, 3,300 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ,2,504 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ,178 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక. అయ్యారని, వీరిలో సోమవారం తో 144 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు..మాడుగుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ సేవలు అందించడం సంతోషకరంగా ఉందని,ఇంకా ముందు ముందు మరిన్ని గొప్ప కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి గారితో పాటు సభ్యులు రఘు,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,ఎరుకలి శివ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తయారీకి కసరత్తు..




తెలంగాణలోని 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025 డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 10 వరకు ఈ జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావాల్సిన సుమారు రూ.700 కోట్ల నిధుల కోసం వచ్చే మార్చిలోగా ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పురపాలక సంఘాలకు కొత్త పాలకవర్గాలను ఎన్నుకునేందుకు ఈ కసరత్తు కీలకం కానుంది. నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లోనూ ఓటర్ల నమోదు ముమ్మరంగా సాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగియడంతో.. ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపాలిటీలు , కార్పొరేషన్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 నగర పాలక సంస్థలలో ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. 2025 డిసెంబర్ 30వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ 2026 జనవరి 10వ తేదీ వరకు కొనసాగనుంది. ముఖ్యంగా నిజామాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, కరీంనగర్, కొత్తగూడెం, రామగుండం కార్పొరేషన్లలో ఈ ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఇప్పుడు అనివార్యంగా మారింది. దీనికి ప్రధాన కారణాల్లో.. కేంద్ర నిధుల రాక ఒకటి. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పట్టణ స్థానిక సంస్థలకు అందాల్సిన సుమారు 700 కోట్ల రూపాయల నిధులు రావాలంటే.. మార్చి నాటికి ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. ఎన్నికైన పాలకవర్గాలు లేకపోతే ఈ నిధుల విడుదలలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఇప్పటికే 117 మున్సిపాలిటీల్లో పాలకవర్గాల గడువు ముగిసి సుమారు ఏడాది కావస్తోంది. ప్రస్తుతం ఇక్కడ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతినిధులు ఉంటేనే వార్డుల స్థాయిలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే ఫిబ్రవరి నెలతో హైదరాబాద్ మహానగర పాలక సంస్థ గడువు ముగుస్తుంది. అలాగే మే నెలలో వరంగల్, ఖమ్మం, సిద్దిపేట వంటి ప్రధాన నగరాల పాలకవర్గాల గడువు కూడా పూర్తికానుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఒకేసారి అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలా లేక విడతల వారీగా వెళ్లాలా అనే అంశంపై సమాలోచనలు చేస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా మున్సిపల్ ఎన్నికలతో కలిపి నిర్వహించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు, ఓటర్ల జాబితా వంటి ప్రక్రియలు పూర్తయిన వెంటనే ఎన్నికల నగారా మోగే అవకాశం ఉంది.కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పేర్లను జాబితాలో సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. స్థానిక అభివృద్ధిలో ఓటు అనేది కీలక ఆయుధమని.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ప్రభుత్వం కోరుతోంది.

# అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి



- గ్రేటర్ పరిధిలోని మండలాల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి
- ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టీ యూ డబ్ల్యు జే (ఐ జే యూ) బృందం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: - గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టీ యూ డబ్ల్యు జే (ఐజేయూ) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీయుడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.


# హైదరాబాద్ ఉప్పల్‌లో దారుణం..

మనిషి జీవితం అంటేనే కష్టాలు, సుఖాలతో ముడిపడి ఉంటుంది. కష్టాలను ఎదుర్కొని ముందుకు సాగినప్పుడే అంతా మంచి జరుగుతుంది. అయితే ఇటీవల కాలంలో చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ సమస్యకు పరిష్కారం చిన్నదే అయినా క్షణికావేశంలో వారు తీసుకుంటున్నా నిర్ణయాల కారణంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ ఆత్మహత్యలు కేవలం చదువు రాని వారు మాత్రమే చేసుకోవడం లేదు.. చదువుకొని.. మంచి జాబ్ చేసే వారు కూడా పాల్పడుతున్నారు. కుటంబ కలహాలు, ఆర్థిక కారణాలు ఏమైనా ఆత్మహత్యలు చేసుకోవడం ఇటీవల ఎక్కువ అయిపోయాయి. తాజాగా ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. పద్మావతి కాలనీలో నివసిస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్ తన నివాసం ఉంటున్న భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వృత్తిరీత్యా రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రవి పహార్ తండాకు చెందిన ప్రమీల, 2020 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్. ఆమె ప్రస్తుతం నాచారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ రీత్యా ఆమె తన భర్త బాలాజీ నాయక్ , ఇద్దరు పిల్లలతో కలిసి ఉప్పల్ పద్మావతి కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. అయితే.. గత కొంతకాలంగా ఆమె కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన ప్రమీల.. తాను ఉంటున్న అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నుండి ఒక్కసారిగా కిందికి దూకేశారు. ప్రమీల భవనం పైనుంచి దూకడం గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఉప్పల్‌లోని సిటీ న్యూరో ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఆమె భర్త బాలాజీ నాయక్ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.సాధారణంగా పోలీస్ ఉద్యోగం అంటేనే సమయపాలన లేని విధి నిర్వహణ. అటు ఇంటి బాధ్యతలు, పిల్లల పెంపకం, ఇటు వృత్తిపరమైన సవాళ్లను సమన్వయం చేసుకోవడంలో మహిళా పోలీసులు ఎంతో మానసిక సంఘర్షణకు లోనవుతుంటారు. కుటుంబంలో చిన్నపాటి కలతలు వచ్చినప్పుడు.. పని ఒత్తిడి తోడై ఇలాంటి తీవ్ర నిర్ణయాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆత్మహత్య అనేది దేనికీ పరిష్కారం కాదని... క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఉన్నతాధికారుల సాయం లేదా మానసిక నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమమని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. ప్రమీల త్వరగా కోలుకోవాలని ఆమె సహచర ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు.

# ఉచిత శిక్షణ, ఆపై 100 శాతం ఉద్యోగం..

స్టీరింగ్ పట్టండి.. స్వశక్తితో ఎదగండి.. హైదరాబాద్‌లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తెలంగాణ మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీసుల సహకారంతో డ్రైవర్ ఉద్యోగ మేళాను నిర్వహిస్తోంది. మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా బైక్ టాక్సీ, ఈ-ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణ & లైసెన్స్ జారీలో సహాయం, డ్రైవింగ్ అనుభవం లేకున్నా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు.. వాహన లోన్/ లీజు సౌకర్యం అండ్ ఉపాధి అవకాశం ఉంటుందని సీపీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. 21ఉ45 ఏళ్ల మహిళలు (హైదరాబాద్ వాసులై ఉండాలి).. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (PTC), అంబర్‌పేట్, హైదరాబాద్ లో జనవరి 3 వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడేందుకు, స్వయం ఉపాధి సాధించేందుకు హైదరాబాద్‌లో ఓ కీలక కార్యక్రమం జరగనుంది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న మహిళలకు, స్వశక్తితో ఎదగాలనుకునే వారికి ఇది నిజంగా శుభవార్త అనే చెప్పాలి. మహిళలకు భద్రతతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో మహిళల కోసం ప్రత్యేక జాబ్ మేళాను నిర్వహించనున్నారు. దీనిని తెలంగాణ మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీసుల సహకారంతో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికల ద్వారా సీపీ సజ్జనార్ పోస్ట్ చేశారు.ఈ జాబ్ మేళా ద్వారా మహిళలను బైక్, స్కూటర్ , ఈ-ఆటో ట్యాక్సీ డ్రైవర్లుగా తయారు చేయనున్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు మాత్రమే సేవలు అందించే విధంగా ఈ ఉద్యోగాలు ఉండటం విశేషం. దీని వల్ల మహిళలకు ఉపాధి లభించడమే కాకుండా.. నగరంలో ప్రయాణించే మహిళలకు మరింత భద్రత కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మహిళల జాబ్ మేళా జనవరి 3వ తేదీన హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ ప్రాంతంలోని PTC(పోలీస్ ట్రైనింగ్ సెంటర్)లో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఆసక్తి ఉన్న మహిళలు నిర్ణీత సమయంలో వేదికకు చేరుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం ఎక్కడ...?




ELIGIBLE LIST FOR INDIRAMMA HOUSING LIST OF WARD NUMBER 21.

L1

| Sl.No. | List Sl.No. | Name of the Applicant | Caste | Cell No. |
|---|---|---|---|---|
| 1 | 5 | Nuney Lavanya | BC | 9666223816 |
| 2 | 6 | Javaji Venkatamma | BC | 7013596376 |
| 3 | 17 | Bisan Ramabai | BC | 9032985063 |
| 4 | 19 | Gotla Kamalakar | BC | 6303141556 |
| 5 | 25 | Mallepaku Anjamma | SC | 9440498832 |
| 6 | 26 | Bathuka Mogulamma | BC | 9885696363 |
| 7 | 31 | Farhana Begum | MINORITY | 9848803397 |
| 8 | 36 | Madem Kotaiah | SC | 9885213445 |
| 9 | 42 | Rasoji Bharathamma | BC | 9346781067 |
| 10 | 48 | Soma Rukunamma | BC | |
| 11 | 49 | Singajogi Sneha | BC | 9121929297 |
| 12 | 52 | Vanteddu Anitha | BC | 9492767453 |
| 13 | 53 | Bathuka Sandhya | BC | 9059049648 |
| 14 | 56 | Nakinamoni Vanaja | BC | 9505689121 |
| 15 | 57 | Gajji Kistamma | BC | 9000788782 |
| 16 | 41 | Vanteddu Malleshwari | BC | 9347423856 |
| 17 | 10 | Vanteddu Komuraiah | BC | 6281314957 |
| 18 | 14 | Israil | SC | 9848581880 |
| 19 | 18 | Gatla Laxmamma | BC | 6303141556 |
| 20 | 35 | Chkitha Swathi | SC | 6302043063 |
| 21 | 40 | Adula Soujanya | SC | 9052281956 |
| 22 | 37 | B.Saidamma | SC | 7036924830 |

L2

| Sl.No. | List Sl.No. | Name of the Applicant | Caste | Cell No. |
|---|---|---|---|---|
| 1 | 33 | Namani Radha | BC | 9394661939 |
| 2 | 43 | Chittari Yashoda | SC | 9963058087 |
| 3 | 51 | Fatima Begum | MINORITY | 9542429815 |
| 4 | 65 | Bolle Sugunamma | SC | 9182210739 |
| 5 | 13 | Jammula Devaiah | BC | 9441167858 |
| 6 | 37 | Uzma Sulthana | MINORITY | 9676834294 |
| 7 | 42 | Vanteddu Yellamma | BC | |



Application Number
:
258029/1550618
Application Name
:
Yadhula Sowjanya
District
:
Nagarkurnool
Mandal
:
Kalwakurthy Municipality
Village
:
Ward no- 21
Mobile No
:
******1956
Aadhar No
:
********3885
FSC Card No
:
********4816
Surveyor Name
:
P Nagaraju
Surveyor Mobile No
:

Surveyor Name
:
P Nagaraju
Surveyor Mobile No
:
9441591685
Aadhaar Status
:
--
Initial List Type
:
List 1


List Type
:
List1
Remarks
:
Non Pucca houses with h

Application Status : P
MPDO approval
Click here to raise grieva
View Details

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొదటి లిస్టులో పేరు... మరి ప్రొసీడింగ్ లెటర్ ఎక్కడ...
- కాంగ్రెస్ పాలనలో పేదలకు జరగని న్యాయం... ఇందిరమ్మ ఇంటి దరఖాస్తు లో అవకతవకాలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి: - నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ వార్డు నెంబర్ 21 ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ పథకానికి అప్లై చేసుకోవడం జరిగింది లెటర్లో సీరియల్ నెంబర్ 21 క్రమ సంఖ్య 40 ఏదుల సౌజన్య /శేఖర్ మొదటి లిస్టులో పేరు ఖరారు అయింది వచ్చింది. మరి ఇప్పటికి రెండు మూడు విడతలు కావస్తున్న ప్రొసిడింగ్ లెటర్ అందలేదు. పూటకు ఒక పార్టీ మారేటోనికి నాయకుల కు జేజేలు కొట్టే వారికే నా అన్ని సంక్షేమ పథకాలు. ఇస్తారా. నిజమైన అర్హులను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందా. లేదా కావాలని కొందరు నాయకులు అధికారుల నిర్లక్ష్యంతో తమకు నచ్చిన వాళ్లకు తమ వెంట తిరిగే వాళ్లకు ఈ పథకాలు అందించడంలో తనదైన శైలిలో ముద్ర చాటుకున్నారు. అలాంటి అప్పుడు పథకాలు పేదలకు అని ఎందుకు చెప్పాలి. పేదల ఓట్లు కావాలి కానీ. పేదల రావలసిన అందవలసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అనే ఆలోచన మార్చిన జిల్లా అధికారి. స్థానిక ఎమ్మెల్యే. చోట మోట లీడర్లు చెప్పే మాటలు విని పేదలను పట్టించుకోని ప్రస్తుతం కల్వకుర్తిలో జరుగుతున్న ఎమ్మెల్యే పరిస్థితి. దీనిపై రివ్యూ ఏర్పాటు చేయవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్పై ఎంపీపై ముఖ్యమంత్రిపై ఉంటుంది కనీసం ఎవరికి న్యాయం జరుగుతుంది ఎవరికి అన్యాయం జరుగుతుంది అనే ఆలోచన మరిచిన జిల్లా అధికారి నుండి ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి వరకు ఏం జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితి. కల్వకుర్తిలో డబల్ బెడ్ రూమ్ల విషయంలో కూడా ఎన్నో అవకతవకలు ఉన్నాయి. ఒకరి పేరు మీద రెండు ఇండ్లు వస్తే మరికొందరు లక్షా రెండు లక్షల వసూళ్లు చేసి ఇండ్లు ఇచ్చిపుచ్చుకున్నారు అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొందరికి ప్రభుత్వం ఉద్యోగంలో పనిచేస్తున్న వారికి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో చేసుకున్న వారికి రాజకీయ నాయకులకు. చోట మోట లీడర్లకు అప్పనంగా అప్పజెప్పిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. మరి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొస్తే అన్ని అర్హత కలిగి. ఉన్న నిజమైన పేదలను గుర్తించకపోగా వచ్చిన దాన్ని ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అంటారు కానీ ఇక్కడ అంత లోన లొటారం బయట బటారం. అనే వ్యవహార పరిస్థితి ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం. మరి ఇప్పుడైనా ఈ కథనంతో నైనా స్పందిస్తారా లేదా వాళ్లు అలాగే చెప్తారు వీళ్ళు ఇలాగే రాస్తారు అని గాలికి వదిలేస్తారా ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అనే విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాము. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకుంటే. డిప్యూటీ సీఎం ను. ముఖ్యమంత్రిని కల్వక తప్పదు అంటున్న బాధితులు. ఇది కాకపోయినా సమాచార చట్టం ద్వారా పూర్తి వివరాలు తీసుకోవడానికి కూడా వెనకాడము అంటున్న బాధితులు. గత ప్రభుత్వం ఎలాగో నిజమైన అర్హులను గుర్తించడం లేదు అని నేపథంతో. ప్రస్తుత ప్రభుత్వమైన ప్రజల ప్రభుత్వం అని గుర్తించి ఓటు వేసుకున్న పాపానికి అనుభవించక తప్పడం లేదు అని బాధితులు పేర్కొన్నారు. మరి ఇప్పుడైనా స్పందన ఉంటుందా లేదా అనే విషయం. న్యాయం జరుగుతుందా లేదా నామమాత్రంగానే వ్యవహరిస్తారా మరి వేచి చూడవలసిన ఎంతైనా ఉంది.

# మరో చెరువుకు పునరుజ్జీవం..



హైడ్రా (న్ణ=ూూ) చేపట్టిన 'ఆపరేషన్ అంబీర్ చెరువు' ద్వారా ప్రగతినగర్ చెరువుకు పునరుజ్జీవం లభిస్తోంది. వ్యర్థాలతో నిండిన ఈ చెరువును ప్రక్షాళన చేసేందుకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో సిబ్బంది సెలవుల్లోనూ శ్రమించి 104 లారీల చెత్తను తొలగించారు. చికెన్, మాంసం వ్యర్థాలను పారబోస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు.. చెరువు మధ్యలో ఉన్న రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపుతూ.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మురుగునీరు చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థానికులు మద్దతు తెలుపుతున్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రగతినగర్ ప్రాంతంలో ఉన్న అంబీర్ చెరువుకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు హైడ్రా నడుం బిగించింది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన ఈ చెరువు.. కాలక్రమేణా నగర విస్తరణ, అజాగ్రత్త వల్ల వ్యర్థాల నిలయంగా మారింది. ఈ దుస్థితిని గమనించిన స్థానికులు.. 'ఫర్ ఏ బెటర్ సొసైటీ' ప్రతినిధులు ప్రజావాణిలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన కమిషనర్.. 'ఆపరేషన్ అంబీర్ చెరువు' పేరుతో భారీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారు. సాధారణంగా ప్రభుత్వ పనులకు సెలవు రోజుల్లో విరామం ఉంటుంది. కానీ.. అంబీర్ చెరువు పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన హైడ్రా సిబ్బంది.. క్రిస్మస్, వారాంతపు సెలవుల్లో కూడా విశ్రాంతి లేకుండా పనిచేశారు. సుమారు 6 లారీలు, 3 జేసీబీల సాయంతో చెరువు గట్టున పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాటికి దాదాపు 104 లారీల వ్యర్థాలను చెరువు పరిసరాల నుండి తరలించడం విశేషం. చెరువు మధ్యలో నుంచి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఇంకా గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను చూస్తుంటే.. మరో వంద లారీలకు పైగా వ్యర్థాలు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చెరువు ప్రక్షాళన కేవలం చెత్తను తొలగించడంతోనే ముగిసిపోదు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా హైడ్రా గట్టి చర్యలు తీసుకుంటోంది. మాంసం, చేపలు, చికెన్ వ్యర్థాలను చెరువులో పారబోస్తున్న నాలుగు వాహనాలను ఇప్పటికే హైడ్రా బృందాలు పట్టుకున్నాయి. చెరువును డస్ట్ బిన్‌లా వాడుతున్న వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తున్నారు.చెరువు రోడ్డుపై వ్యాపారం చేసుకునే వారికి జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నిజాంపేట్, ప్రగతినగర్, కూకట్‌పల్లి ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు నేరుగా చెరువులోకి చేరకుండా ఎస్టీపీ (మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్లు) ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా చూడటం ద్వారా చెరువు ఆవరణ వ్యవస్థను కాపాడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.చెత్త తొలగించిన తర్వాత చెరువు చుట్టూ ఇనుప కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేసి.. సుందరీకరణ పనులు చేపట్టాలని హైడ్రా భావిస్తోంది. ప్రగతినగర్ చెరువును మళ్లీ ఒక ఆహ్లాదకరమైన విడిది ప్రాంతంగా మార్చడానికి స్థానిక ప్రజలు కూడా అధికారులతో కలిసి పనిచేస్తున్నారు. చెరువుల సంరక్షణ అనేది కేవలం అధికారుల బాధ్యతే కాదని.. ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఈ ఆపరేషన్ నిరూపిస్తోంది. హైడ్రా తీసుకుంటున్న ఈ చొరవ వల్ల అంబీర్ చెరువు త్వరలోనే తన పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.




# కోహ్లి, రోహిత్‌కు నిరాశ..



బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని A+ నుంచి A గ్రేడ్‌కు డిమోట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ A నుంచి A+ గ్రేడ్‌కు ప్రమోట్ కానున్నట్లు సమాచారం. ఇక టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో చోటు దక్కించుకున్న ఇషాన్ కిషన్‌కు B గ్రేడ్‌కు ప్రమోషన్ దక్కే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ప్లేయర్ల సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ 2025-26ను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ప్లేయర్లకు ప్రమోషన్, డిమోషన్ ఉండనుంది. అలాగే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోకి కొత్త ప్లేయర్లు చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో త్వరలో రిలీజ్ కాబోయే సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్‌లో బీసీసీఐ కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని టాప్ కేటగిరీల నుంచి డిమోట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఇటీవల టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన శుభ్‌మన్ గిల్‌కు బోర్డు గుడ్‌న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో A+ గ్రేడ్‌లో ఉన్నారు. ప్రస్తుతం వీరిని A గ్రేడ్‌కు మార్చనున్నట్లు వార్తలు వస్తున్నాయి. టీ20, టెస్టు క్రికెట్ ఫార్మాట్లకు వీరిద్దరూ వీడ్కోలు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారిస్తున్నారు. ఈ కారణంతోనే వీరి గ్రేడ్ తగ్గించినట్లు తెలుస్తోంది. కాగా, మూడు ఫార్మాట్లలో యాక్టివ్‌గా ఉన్నప్లేయర్లకు మాత్రమే A+ గ్రేడ్ ఇస్తారు.కాగా, భారత వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రమోషన్‌కు సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు అతడిని 'A' గ్రేడ్ నుంచి 'A+' గ్రేడ్ అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ టాప్ గ్రేడ్‌లో గిల్‌తో పాటు రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఉండనున్నట్లు సమాచారం. కాగా, ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (SMAT) అదరగొట్టిన ఇషాన్ కిషన్‌కు ప్రమోషన్ దక్కినట్లు తెలుస్తోంది. ఇతడిని దీ గ్రేడ్‌లోకి ప్రమోట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ప్రకటించిన టీ20 వరల్డ్ కప్ 2026 స్క్వాడ్‌లో గిల్‌ను పక్కనపెట్టి ఇషాన్ కిషన్, సంజు శాంసన్‌ను జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌పై బీసీసీఐ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. అనంతరం వీరిద్దరినీ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తొలగించింది. అయికే గతేడాది శ్రేయస్ అయ్యర్ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోకి (గ్రేడ్ బీ) వచ్చాడు. కానీ ఇషాన్ కిషన్‌ను గ్రేడ్ సీలోకి తీసుకున్నారు.

# ఆస్ట్రేలియాకు ఐసీసీ షాక్..



యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టు రెండు రోజుల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఈ రెండు రోజుల్లోనే 36 వికెట్లు పడ్డాయి. బ్యాటర్లు క్రీజులో నిలబడలేకపోయారు. ఏ బ్యాటర్ కూడా అర్ధ సెంచరీ సాధించలేకపోయాడు. దీంతో మెల్‌బోర్న్ పిచ్‌పై విమర్శలు వచ్చాయి. తాజాగా ఈ విషయంపై ఐసీసీ స్పందించింది. మెల్‌బోర్న్ పిచ్‌పై అగ్రహం వ్యక్తం చేస్తూ.. 'అన్‌సాటిస్‌ఫ్యాక్టరీ'గా పేర్కొంది. దీంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా విధించింది. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్‌లో నాలుగో టెస్టు జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేయడం ఇరు జట్లకూ సవాలుగా మారింది. స్వింగ్, సీమ్, బౌన్స్ కారణంగా బ్యాటర్లకు క్రీజులో నిలబడటం కష్టమైంది. చివరకు ఈ టెస్ట్ రెండు రోజేల్లోనే ముగిసిపోయింది. తొలి రోజే 20 వికెట్లు పడిపోయాయి. రెండు రోజుల్లోనే 36 వికెట్లు పడి.. ఇంగ్లాండ్ విజయం సాధించింది. దీంతో ఈ పిచ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇదే ఒకవేళ భారత్‌లో జరిగి ఉంటే రాద్ధాంతం చేసేవారని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పిచ్‌లపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. యాషెస్ సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్ పిచ్‌ను అధికారికంగా 'అన్‌సాటిస్‌ఫ్యాక్టరీ'గా పేర్కొంది. అంతేకాకుండా ఐసీసీ పిచ్ అండ్ అవుట్‌ఫీల్డ్ మానిటరింగ్ ప్రాసెస్‌లో భాగంగా మెల్‌బోర్న్ పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ కూడా విధించింది. ఇలా చేయడానికి గల కారణాన్ని ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీస్ సభ్యుడు జెఫ్ క్రోవ్ వివరించారు. "మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) పిచ్.. బౌలర్లకు విపరీతంగా అనుకూలంగా ఉంది. మొదటి రోజు 20 వికెట్లు, రెండో రోజు 16 వికెట్లు పడటం, ఏ బ్యాటర్ కూడా అర్ధ సెంచరీ సాధించకపోయారు. ఐసీసీ మార్గదర్శకాల ప్రకారం పిచ్ 'సంతృప్తికరంగా లేదు'. అందుకే ఈ పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చాం" జెఫ్ క్రోవ్ అని పేర్కొన్నారు. అయితే వరుసగా ఇలా 6 డీమెరిట్ పాయింట్లు వస్తే.. ఆ వేదికపై 12 నెలల పాటు నిషేధం విధిస్తారు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గవ యాషెస్ టెస్ట్ కేవలం రెండు రోజుల్లోనే ముగియడం.. ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఒక అరుదైన సంఘటన. పెర్త్‌లో జరిగిన తొలి టెస్ట్ తర్వాత.. యాషెస్ సిరీస్‌లో రెండు రోజుల్లో ముగిసిన రెండో టెస్ట్ ఇది. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ చరిత్రలో మ్యాచ్ రెండు రోజుల్లో ముగియడం ఇదే నాలుగోసారి మాత్రమే. 1931లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్ రెండు రోజుల్లో ముగియగా ఆసీస్ విజయం సాధించింది. ఆ తర్వాత 2022లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌నూ రెండు రోజుల్లో ఫినిష్ చేసి గెలిచింది ఆస్ట్రేలియా. వీటి తర్వాత 2025 నవంబర్ 21న జరిగిన పెర్త్ టెస్ట్, 2025 డిసెంబర్ 26-27న జరిగిన మెల్‌బోర్న్ టెస్ట్ రెండు రోజుల్లో ముగిశాయి.

# టీ 20ల్లో దూసుకుపోతోన్న భారత్..



వన్డే వరల్డ్ కప్ గెలిచిన జోష్‌తో టీ 20ల్లోనూ టీమిండియా దూసుకుపోతోంది. శ్రీలంతో జరుగుతున్న టీ 20 సిరీస్‌లో వరుసగా నాలుగో విజయం సాధించింది. స్మృతి మంధాన, షఫాలీ వర్మల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌కు భారీ స్కోర్ అందించారు. వైష్ణవి శర్మ కట్టుదిట్టమైన బౌలింగ్ భారత్‌కు ఘన విజయాన్ని అందించాయి. భారీ స్కోరుతో శ్రీలంకను కట్టడి చేసి, సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న భారత్, క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 విజేతగా నిలిచిన భారత్, అదే కాన్ఫిడెన్స్‌తో టీ20ల్లోనూ దూసుకుపోతోంది. సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించింది. తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో ఆదివారం జరిగిన నాలుగో మహిళల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4 – 0 తో అజేయ ఆధిక్యం సాధించింది. స్మృతి మంధాన (80), షఫాలి వర్మ (79) రికార్డు స్థాయి ఓపెనింగ్ భాగస్వామ్యం, ఆపై యువ స్పిన్నర్ వైష్ణవి శర్మ కట్టుదిట్టమైన బౌలింగ్ భారత్ విజయానికి పునాది వేశాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. మంధాన – షఫాలి ఇద్దరూ కలిసి 15.2 ఓవర్లలోనే 162 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, మహిళల టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పారు.మంధాన – షఫాలీ అద్భుత భాగస్వామ్యంతో భారత్ 221/2 అనే భారీ స్కోర్ చేసింది. భారత్ మహిళల టీ20 చరిత్రలోనే అత్యధిక జట్టు స్కోరుగా నిలవడం విశేషం. మంధాన తన ఇన్నింగ్స్‌లో మూడు సిక్సులతో 80 పరుగులు చేసి ఆకట్టుకోగా, షఫాలి వరుసగా మూడో అర్ధసెంచరీ సాధించింది. అయితే తొలి టీ20 సెంచరీని సాధించే అవకాశాన్ని చేజార్చుకుంది. ఓపెనర్లు పెవిలియన్ చేరిన తరువాత రిచా ఘోష్ 16 బంతుల్లో 40 పరుగులతో విరుచుకుపడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 9 బంతుల్లో 16 పరుగులతో మూడో వికెట్‌కు 53 పరుగులు జోడించారు. 222 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు హసిని పెరెరా 33 – కెప్టెన్ చమరి ఆటపట్టు 52 మంచి, ఆరంభం ఇచ్చారు. అయితే భారీ లక్ష్యం కారణంగా రన్‌రేట్ క్రమంగా పెరిగిపోవడంతో చివరి ఓవర్లలో వికెట్లు వేగంగా కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో యువ స్పిన్నర్ వైష్ణవి శర్మ ప్రత్యేకంగా నిలిచింది. తొమ్మిది డాట్ బంతులు వేసి ఒత్తిడి పెంచడంతో పాటు, కీలకమైన ఆటపట్టు, హర్షిత సమరవిక్రమలను అవుట్ చేసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. అరుంధతి రెడ్డి కూడా రెండు కీలక వికెట్లు తీసింది. విజయం కోసం ఆఖరి వరకు పోరాడిన శ్రీలంక 20 ఓవర్లలో 191/6కే పరిమితమై, దాంతో భారత్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ డిసెంబర్ 30న ఇదే వేదికగా జరగనుంది. ఇప్పటికే సిరీస్‌ను ఖాయం చేసుకున్న భారత్, క్లీన్ స్వీప్‌పై కన్నేసింది.

# ముందు రంజీకి కోచ్‌గా చెయ్..



భారత టెస్ట్ కోచింగ్ పై బీసీసీఐ, వీవీఎస్ లక్ష్మణ్ చర్చలు జరుగుతున్నాయనే వార్తల నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గౌతమ్ గంభీర్ వైట్ బాల్ ఫార్మాట్ లో సత్తా చాటినా, రెడ్ బాల్ క్రికెట్ లో ఇంకా నేర్చుకోవాలని, రంజీ ట్రోఫీ కోచ్ గా పనిచేసే వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటే బాగుంటుందని సూచించాడు. బీసీసీఐ మాత్రం కొత్త కోచ్ విషయంలో వస్తున్న వార్తలను ఖండించింది. భారత టెస్ట్ జట్టు కోచింగ్ విషయంలో బీసీసీఐ – వీవీఎస్ లక్ష్మణ్ చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వైరల్ అవుతున్న వేళ ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నేరుగా తప్పించాల్సిన అవసరం లేదని, అయితే రెడ్ బాల్ క్రికెట్‌ను లోతుగా అర్థం చేసుకోవాలంటే రంజీ ట్రోఫీ జట్టుకు కోచ్‌గా పనిచేయాలి అని సూచించాడు. గంభీర్ వైట్ బాల్ ఫార్మాట్‌లో తన సత్తా చాటుకున్నాడని పనేసర్ ప్రశంసించాడు. ఈ ఏడాది భారత్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ అలాగే పురుషుల టీ20 ఆసియా కప్ విజేతగా నిలిపిన ఘనత గంభీర్‌దేనని గుర్తుచేశాడు. అయితే అదే స్థాయిలో టెస్ట్ క్రికెట్‌లో ఫలితాలు రాకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నాడు."గౌతమ్ గంభీర్ వైట్ బాల్ కోచ్‌గా విజయవంతం అయ్యాడు. కానీ రెడ్ బాల్ క్రికెట్ విషయంలో ఇంకా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. అతడు రంజీ ట్రోఫీ కోచ్‌గా పనిచేస్తే, దేశవాళీ కోచ్‌లతో మాట్లాడి, టెస్ట్ జట్టును ఎలా నిర్మించాలో అర్థం చేసుకోగలడు. ప్రస్తుతం భారత టెస్ట్ జట్టు బలంగా లేదు. ఇదే నిజం. ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అయితే, మిగిలినవాళ్లను సిద్ధంగా ఉంచడం కష్టం అవుతుంది" అని పనేసర్ స్పష్టం చేశాడు.ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 0-2 తేడాతో వైట్‌వాష్ కావడంతో, టెస్ట్ జట్టు కోచింగ్‌పై చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ పెద్దలు వీవీఎస్ లక్ష్మణ్‌ను సంప్రదించారనే కథనాన్ని నేషనల్ మీడియా వెల్లడించింది.ఇది తొలిసారి కాదని, రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం ముగిసిన తర్వాత కూడా లక్ష్మణ్‌ను బోర్డు సంప్రదించిందని రిపోర్ట్ పేర్కొంది. అయితే, బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో హెడ్ ఆఫ్ క్రికెట్‌గా తన పాత్రతో సంతృప్తిగా ఉన్నానని చెప్పి, లక్ష్మణ్ రెండు సార్లు ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్టు సమాచారం.

# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు హార్దిక్, బుమ్రా దూరం?



భారత్ – న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు బుమ్రా, హార్దిక్ దూరమయ్యే అవకాశం ఉంది. 2026 టీ 20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి విశ్రాంతి ఇవ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది. అయితే, న్యూజిలాండ్‌తో జరిగే టీ 20 సిరీస్‌లో మాత్రం వీరు ఇద్దరూ ఆడతారు. శ్రేయస్ అయ్యర్ గాయం నుంచి కోలుకుంటున్నాడు, విజయ్ హజారే ట్రోఫీలో ఆడే అవకాశం ఉంది. జనవరి తొలి వారంలో వన్డే జట్టు ఎంపిక జరగనుంది. భారత్– న్యూజిలాండ్ మధ్య జరగనున్న వన్డే సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా , హార్దిక్ పాండ్యా దూరమయ్యే అవకాశముందని తాజా రిపోర్టులు చెబుతున్నాయి. క్రిక్‌బజ్ వెల్లడించిన సమాచారం ప్రకారం కీలక ఆటగాళ్లయిన ఈ ఇద్దరికి విశ్రాంతి ఇవ్వాలనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే వన్డే సిరీస్‌కు దూరమైనా న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో మాత్రం బుమ్రా, హార్దిక్ ఇద్దరూ ఆడనున్నారు. ఇది భారత్‌కు వరల్డ్ కప్‌కు ముందు చివరి టీ20 సిరీస్ కావడంతో, ఐదు మ్యాచ్‌ల్లోనూ వీరు బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా ఈ ఏడాది మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇప్పటివరకు ఒక్క వన్డే కూడా ఆడలేదు. అదే విధంగా జస్ప్రీత్ బుమ్రా 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత వాణ× ఫార్మాట్‌కు దూరంగా ఉన్నాడు.మరోవైపు, ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) కార్యదర్శి ఉన్మేష్ ఖాన్విల్కర్ శ్రేయస్ అయ్యర్ ఆడటంపై త్వరలో స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రస్తుతం అయ్యర్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో స్లీన్‌కు గాయమైన అయ్యర్, ఇటీవల బ్యాటింగ్‌ను మళ్లీ ప్రారంభించాడు.

# 'ఇండియా హ్యాండ్ షేక్ వద్దంటే..



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్తాన్ మధ్య క్రికెట్ లోనూ పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. భారత్ హ్యాండ్‌షేక్ చేయకపోవడంపై పాక్ క్రికెట్ బోర్డు చీఫ్ ఘాటుగా స్పందించాడు. భారత్ నిర్ణయాన్ని గౌరవిస్తామని, కానీ తాము కూడా అదే స్థాయిలో స్పందిస్తామని, బలవంతంగా హ్యాండ్‌షేక్‌లు చేయాలనే ఉద్దేశం లేదని తేల్చి చెప్పాడు. రాజకీయాలను క్రికెట్‌లోకి తీసుకురావద్దని ప్రధాని సూచనలను గుర్తు చేశాడు. మరి ఇది ఎటువైపునకు దారి తీస్తుందో చూడాలి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్తాన్ మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు వచ్చాయి. ముఖ్యంగా భారత్ – పాక్ క్రికెట్ మ్యాచ్‌లో నో హ్యాండ్‌షేక్‌తో మొదలైన వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే తాజాగా భారత్ నో హ్యాండ్ షేక్ విధానంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నక్వీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఇండియా తన నిర్ణయాన్ని కొనసాగిస్తే పాకిస్తాన్ కూడా అదే స్థాయిలో స్పందిస్తుందని నక్వీ స్పష్టం చేశాడు. భారత్‌తో బలవంతంగా హ్యాండ్‌షేక్‌లు చేయించాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన తేల్చి చెప్పాడు. లాహోర్‌లో మీడియాతో మాట్లాడిన నక్వీ పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. క్రికెట్, రాజకీయాలను వేరు చేయాలన్నదే తమ మొదటి నుంచి ఉన్న వైఖరని తెలిపారు. "ఈ రోజుకీ మా నమ్మకం అదే. రాజకీయాలను క్రికెట్‌లోకి తేనవసరం లేదు అని ప్రధాని గారు స్వయంగా నాకు రెండుసార్లు చెప్పారు. మొదటి రోజు నుంచే మా స్టాండ్ ఇదే. ఆ రోజు ఏ రకమైన ప్రవర్తన చూపారో సర్ఫరాజ్ మీకు చెప్పే ఉంటాడు," అని నక్వీ అన్నాడు. భారత్ తీసుకునే నిర్ణయాన్ని గౌరవిస్తామని, అయితే తాము తగ్గే పరిస్థితి ఉండదని ఆయన స్పష్టం చేశాడు. "వాళ్లు హ్యాండ్‌షేక్ చేయకూడదనుకుంటే, మాకూ ప్రత్యేకంగా చేయాలనే ఆసక్తి లేదు. ఏం జరిగినా భారత్‌తో సమాన స్థాయిలోనే ఉంటుంది. ఒకరు ఒకలా చేస్తే, మేము వెనక్కి తగ్గే ప్రశ్నే లేదు" అని ఆయన చెప్పాడు.గత సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ నుంచే భారత పురుష, మహిళా జట్లు పాకిస్తాన్‌తో మ్యాచ్‌ల సమయంలో హ్యాండ్‌షేక్ చేయడం మానేశాయి. ఇది పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావ సూచనగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది.




# న్యూ ఇయర్‌కి అదిరిపోయే సర్‌ప్రైజ్




కల్ట్ దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త హీరోగా జయకృష్ణ ఘట్టమనేని ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తవగా, సుమారు 30 శాతం చిత్రీకరణ ముగిసిందని మేకర్స్ వెల్లడించారు. ఈ క్రమంలో అజయ్ భూపతి తాజాగా సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ ఆసక్తిని పెంచింది. అంటూ 2026 జనవరి 1న జయకృష్ణ ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు తెలుగు సినీ పరిశ్రమలో రా, ఇంటెన్స్ కథనాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు అజయ్ భూపతి ప్రస్తుతం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో వార్తల్లో నిలుస్తున్నారు. 'RX 100'తో యువతను షేక్ చేసిన అజయ్ భూపతి, 'మహాసముద్రం'తో నిరాశపరిచి ఆ తర్వాత 'మంగళవారం'తో మళ్లీ తన మార్క్ చూపించాడు. ఇప్పుడు ఆయన దర్శకత్వంలో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త హీరోగా జయకృష్ణ ఘట్టమనేని తెరంగేట్రం చేయబోతుండటం ఇండస్ట్రీలో భారీ చర్చకు దారితీసింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ తొలి చిత్రానికే అజయ్ భూపతి లాంటి దర్శకుడు ఎంపిక కావడం అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా పేరు ' శ్రీనివాస మంగాపురం '. అశ్వినీ దత్ సమర్పణలో, పి. కిరణ్ నిర్మాణంలో 'చందమామ కథలు' బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. లవ్ అండ్ మిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో, ఇంటెన్స్ న్యారేషన్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని ఇప్పటికే అనౌన్స్‌మెంట్ పోస్టర్లతోనే స్పష్టమైంది. జయకృష్ణ సరసన బాలీవుడ్ బ్యూటీ రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తుండటం కూడా ఈ ప్రాజెక్ట్‌కు అదనపు ఆకర్షణగా మారింది. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీలక అప్‌డేట్ ఇటీవలే బయటకు వచ్చింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలతో పాటు పాటలను కూడా చిత్రీకరించారు. మొత్తం సినిమా షూటింగ్‌లో సుమారు 30 శాతం వరకు పూర్తయ్యిందని, ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్‌పై మేకర్స్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ ఉత్సాహంతోనే త్వరలోనే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది. నెక్ట్స్ షెడ్యూల్ సంక్రాంతి తర్వాత ప్రారంభం కానుంది. ఈ క్రమంలో దర్శకుడు అజయ్ భూపతి తాజాగా సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. "This NEW YEAR is gonna get Bigger, Better and Braver" అంటూ కొత్త ఏడాది మరింత పెద్దగా, ధైర్యంగా ఉండబోతుందన్న హింట్ ఇచ్చారు. అంతేకాదు, 'ఇంటెన్స్ లవ్ టేల్'గా తెరకెక్కుతున్న 'శ్రీనివాస మంగాపురం' థీమ్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేస్తూ 2026 జనవరి 1న జయకృష్ణ ఘట్టమనేని ఫస్ట్ లుక్‌ను రివీల్ చేయబోతున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ ట్వీట్‌తో పాటు రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అజయ్ భూపతి ట్వీట్‌ను గమనిస్తే, ఈ సినిమాను కేవలం ఒక లవ్ స్టోరీగా కాకుండా భావోద్వేగాలు, తీవ్రతతో నిండిన కథగా ప్రేక్షకులకు అందించబోతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి వస్తున్న కొత్త హీరోకు ఇలాంటి పవర్‌ఫుల్ లాంచ్ ప్లాన్ చేయడం అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపుతోంది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్ పరంగానూ భారీ అంచనాలు ఉన్నాయి. మొత్తానికి 'శ్రీనివాస మంగాపురం'తో జయకృష్ణ ఘట్టమనేని తన తొలి అడుగే బలంగా వేయబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. అజయ్ భూపతి దర్శకత్వం, ఘట్టమనేని వారసత్వం కలిసిన ఈ ప్రాజెక్ట్ టాలీవుడ్‌లో ఆసక్తికరంగా మారింది.



# ఈ క్లిక్స్ చూస్తే కిక్కే కిక్కు..





## రాజాసాబ్ కోసం రాణి రెడీ

మలయాళ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు సినిమా చేయకముందే టాలీవుడ్‌లో విశేషమైన క్రేజ్ సంపాదించుకుని, యువత హృదయాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకుంది. 'మాస్టర్' వంటి భారీ హిట్ డబ్బింగ్ సినిమాతో ఆమె నటన, అందం రెండింటికీ తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ సినిమాలో ఆమె కనిపించిన ప్రతి సీన్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారి, అభిమానులు ఆమెపై మరింత ఆసక్తి చూపించారు. అప్పటి నుంచే టాలీవుడ్‌లో మాళవికకు గట్టి ఫ్యాన్‌బేస్ ఏర్పడింది. ఇప్పుడు ఆ క్రేజ్‌ను మరింత బలపరుస్తూ 'ది రాజాసాబ్' సినిమాతో ఆమె నేరుగా తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెడుతోంది. ఈ సినిమా ద్వారా ఆమె టాలీవుడ్‌లో తన మార్కెట్‌ను మరింత విస్తరించుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాళవిక హాజరై తన గ్లామర్‌తో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా చూపించింది. స్టేజ్‌పై ఆమె మాట్లాడిన మాటలు, చిరునవ్వు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ ఈవెంట్ తర్వాత సోషల్ మీడియాలో ఆమె గురించి చర్చలు మరింత పెరిగాయి. తాజాగా మాళవిక తన కొత్త ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసి మరోసారి నెట్టింట సంచలనం సృష్టించింది. "ఈ లుక్‌కి మీ ప్రేమ కావాలి" అంటూ పెట్టిన క్యాప్షన్ అభిమానులను మరింత ఆకర్షించింది. ఆ ఫోటోల్లో ఆమె స్టైలిష్ డ్రెస్సింగ్, ఎలిగెంట్ లుక్స్ ప్రత్యేకంగా కనిపించాయి. కొన్ని గంటల్లోనే ఆ పిక్స్ వేలాది లైకులు, కామెంట్లతో ట్రెండింగ్‌గా మారాయి. అభిమానులు ఆమె అందాన్ని, ఫ్యాషన్ సెన్స్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. కొందరు ఆమెను 'టాలీవుడ్ క్వీన్'గా అభివర్ణించగా, మరికొందరు 'గ్లామర్ అండ్ గ్రేస్ కాంబినేషన్' అని కామెంట్లు పెట్టారు. ఈ స్పందన చూస్తే మాళవికకు తెలుగు ప్రేక్షకుల్లో ఎంతటి క్రేజ్ ఉందో అర్థమవుతోంది. 'ది రాజాసాబ్' సినిమా విడుదలతో ఈ క్రేజ్ మరింత పెరుగుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. కథకు తగ్గట్టుగా ఆమె నటన మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుందనే నమ్మకం ఉంది. ఇప్పటికే షూటింగ్ సమయంలో లీకైన కొన్ని స్టిల్స్ కూడా అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచాయి. మాళవిక తన కెరీర్‌ను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రతి సినిమాలో కొత్తగా కనిపించాలనే ప్రయత్నం చేస్తోంది. అందుకే ఆమెకు అన్ని భాషల్లో మంచి ఆఫర్లు వస్తున్నాయి. తెలుగు పరిశ్రమలో కూడా ఆమెకు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ వచ్చే అవకాశముందని టాక్. సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ కూడా ఆమె పాపులారిటీని మరింత పెంచుతోంది. అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ తన జీవితంలోని చిన్న చిన్న క్షణాలను కూడా షేర్ చేస్తోంది. దీంతో ఆమెకు ఫ్యాన్ ఫాలోయింగ్ రోజురోజుకీ పెరుగుతోంది. గ్లామర్‌తో పాటు టాలెంట్ ఉన్న హీరోయిన్‌గా మాళవికను ఇండస్ట్రీ గుర్తిస్తోంది. టాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ఎలాంటి మలుపులు తీసుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఫోటోలు వైరల్ అవుతుండగా, మీడియా కూడా ఆమెపై ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తోంది. ఈ విధంగా మాళవిక మోహనన్ పేరు తెలుగు సినీ ప్రపంచంలో మరింత బలంగా వినిపిస్తోంది.

# అల్లు శిరీష్ పెళ్లి డేట్ ఫిక్స్..



అల్లు కుటుంబంలో మరోసారి పెళ్లి సందడి మొదలైంది. హీరో అల్లు శిరీష్ తన ప్రియురాలు నయనికని 2026 మార్చి 6న వివాహం చేసుకోనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. గత అక్టోబర్‌లో ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి నిశ్చితార్థం జరిగింది. ఈ శుభవార్తను అల్లు అయాన్, అల్లు అర్హలతో కలిసి చేసిన సరదా రీల్ ద్వారా శిరీష్ వెల్లడించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మనం సౌత్ ఇండియన్స్‌౽ సంగీత్ ఉండదు' అనే డైలాగ్ నెటిజన్లను ఆకట్టుకుంది. మరో విశేషం ఏంటంటే, అల్లు అర్జున్‌ఉస్నేహా రెడ్డిల పెళ్లి కూడా మార్చి 6న జరగడం. దీంతో ఈ తేదీ అల్లు ఫ్యామిలీకి లక్కీ డేట్‌గా మారింది. తెలుగు సినీ పరిశ్రమలో అల్లు కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. పద్మశ్రీ అల్లు రామలింగయ్య లెగసీతో ఆయన కుమారుడు నిర్మాత అల్లు అరవింద్ నుంచి మొదలుకొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వరకు ఈ కుటుంబం ప్రేక్షకుల మనసుల్లో బలమైన స్థానం సంపాదించింది. అదే కుటుంబానికి చెందిన అల్లు శిరీష్ కూడా తనదైన శైలిలో హీరోగా సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు. 'గౌరవం', 'కొత్త జంట', 'శ్రీరస్తు శుభమస్తు', 'ఒక్క క్షణం' 'ఏబీసీడీ' వంటి చిత్రాలతో యువతకు దగ్గరయ్యాడు. సినిమాలతో పాటు తన సింపుల్ నేచర్, ఫ్యామిలీ బాండింగ్‌తో అభిమానులను ఆకట్టుకున్న శిరీష్ ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభించబోతున్నాడు. గత కొన్నేళ్లుగా నయనికతో ప్రేమలో ఉన్న అల్లు శిరీష్, ఇరు కుటుంబాల అంగీకారంతో గత అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ ఎంగేజ్‌మెంట్ వేడుక అల్లు కుటుంబంలో సందడిని నింపింది. అయితే పెళ్లి తేదీ విషయాన్ని మాత్రం శిరీష్ కొంతకాలం గోప్యంగా ఉంచాడు. తాజాగా తన వివాహ తేదీని అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. 2026 మార్చి 6న నయనికని వివాహం చేసుకోబోతున్నట్లు శిరీష్ వెల్లడించాడు.

# చిన్న సినిమాల జాతర!




కొత్త సంవత్సరం ఆరంభంతో పాటు థియేటర్లలో సందడి చేయడానికి పలు తెలుగు సినిమాలు సిద్ధమయ్యాయి. జనవరి తొలి వారంలో విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే చిత్రాలు విడుదల కానున్నాయి. శ్రీనందు హీరోగా నటించిన 'సైక్ సిద్ధార్థ', రామ్ కిరణ్‌ఉమేఘ ఆకాశ్ జంటగా వచ్చిన 'సఃకుటుంబానాం', గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కిన 'వనవీర' జనవరి 1న విడుదలవుతాయి. మహాగాయకుడు ఘంటసాల జీవితంపై రూపొందిన 'ఘంటసాల ది గ్రేట్', మాస్టర్ మహేంద్రన్ హీరోగా నటించిన 'నీలకంఠ' జనవరి 2న రానున్నాయి. శివ రాజ్ కుమార్ నటించిన '45'తో పాటు క్లాసిక్ మూవీ 'నువ్వు నాకు నచ్చావ్' రీ-రిలీజ్ కూడా ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి రేపుతున్నాయి. కొత్త సంవత్సరం ఆరంభంతో పాటు థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమైన సినిమాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగిపోయింది. సెలవుల సీజన్ కావడం, కుటుంబంతో కలిసి థియేటర్‌కు వెళ్లే సమయం దొరకడం వల్ల కొత్త చిత్రాలపై ప్రత్యేక అంచనాలు నెలకొంటున్నాయి. స్టార్ సినిమాలే కాదు, కంటెంట్ ఆధారిత చిన్న, మధ్య తరహా చిత్రాలకూ ఈ సీజన్ మంచి అవకాశంగా మారింది. జనవరి తొలి వారంలో విభిన్న జానర్లకు చెందిన సినిమాలు ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతుండటం విశేషం. శ్రీనందు హీరోగా నటిస్తూ స్వయంగా నిర్మించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో యామిని భాస్కర్ కథానాయికగా కనిపించనుంది. డిసెంబర్‌లో విడుదల కావాల్సిన ఈ చిత్రం 'అఖండ 2' ప్రభావంతో వాయిదా పడి జనవరి 1న థియేటర్లలోకి రానుంది. యువత, సమాజానికి కనెక్ట్ అయ్యే అంశాలతో రూపొందిన ఈ సినిమా ప్రచార చిత్రాల ద్వారానే ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఒకే ఫ్రేమ్‌లో సినిమా..



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు ముంబైలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో ఘనంగా జరిగాయి. ఈ సెలబ్రేషన్స్‌కు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సింపుల్, క్లాసీ లుక్‌లో కనిపించిన చరణ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుకలో సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్ కలిసి దిగిన ఫోటో ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది. సల్మాన్‌ఉచరణ్ స్నేహబంధం మరోసారి చర్చనీయాంశమైంది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ముంబై సమీపంలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌కు బాలీవుడ్, టాలీవుడ్‌తో పాటు క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సల్మాన్ పుట్టినరోజు వేడుకల్లో చరణ్ పాల్గొనడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్ సింపుల్ అయినా క్లాసీ లుక్‌లో అదరగొట్టారు. సాఫ్ట్ కలర్స్‌తో కూడిన క్లీన్ అవుట్‌ఫిట్‌లో నేచురల్ స్టైల్‌తో కనిపించిన చరణ్, తన స్వాగ్‌తో ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్ కలిసి దిగిన ఫోటో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. "లెజండ్స్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. సల్మాన్ ఖాన్ స్వయంగా బైక్ నడుపుతూ ఫామ్‌హౌస్‌కు రావడం ఈ వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. అలాగే చాలా రోజుల తర్వాత రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ ఒకే వేదికపై కలిసి కనిపించడంతో ఈ ఈవెంట్ మరింత ప్రత్యేకంగా మారింది. సల్మాన్‌ఉచరణ్ మధ్య ఉన్న స్నేహబంధం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మెగా ఫ్యామిలీతో సల్మాన్ ఖాన్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు మరోసారి హైలైట్ అయ్యాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com